సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి

రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, జనవరి 1 : సీఎం రేవంత్‌రెడ్డిని ఎక్సైజ్, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డిని నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

క్రైం న్యూస్

దుబ్బ తండాలో బీఆర్ఎస్ కార్యకర్తపై
కాంగ్రెస్ నాయకుల దాడి

కాంగ్రెస్ నాయకులదా డిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నకి రణ్‌నాయక్

అచ్చంపేటరూరల్, జనవరి 1: మండలంలోని దుబ్బతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కిరణ్‌నాయక్‌పై అదేతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం రాత్రి దాడిచేసి తీవ్రంగా గాయపరిచినట్లు సర్పంచ్ కిషన్‌నాయక్, బీఆర్ఎస్ నాయకుడు మూడవత్ శివకుమార్ తెలిపారు. వారి వివరాల ప్రకారం.. దుబ్బతండాలో కిరణ్ తన ఇంటిముందు సౌండ్ బాక్స్ పెట్టి బీఆర్ఎస్‌పై ఉన్న అభిమానంతో ఆదివారం రాత్రి నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎన్నికల పాటలను పెట్టి డ్యాన్సులు చేస్తుండగా అది జీర్ణించుకోని అదేతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు 9మంది దాడి చేయడంతో కిరణ్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన్ను కుటుంబ సభ్యులు వెంటనే అచ్చంపేట దవాఖానకు తీసుకుపోవడంతో పరీక్షించిన వైద్యులు చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనపై సిద్ధాపూర్ ఎస్సై శేఖర్‌గౌడ్‌ను వివరణ కోరగా దుబ్బతండాలో బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని బీఆర్ఎస్ నాయకులు మౌఖికంగా సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఈ ఘటనపై తండాలో పంచాయితీ ఏర్పాటు చేసుకొని పరిష్కారం కాని పక్షంలో కేసు విషయం ఆలోచిస్తామని సర్పంచ్ కిషన్‌నాయక్ తెలిపారు.

కారు, బైక్ ఢీకొని యువకుడి మృతి

నాగర్‌కర్నూల్, జనవరి 1 : ఆదివారం మధ్యరాత్రి కారు, బైకు ఎదురెదురుగా ఢీకొని ఓ యువకుడికి తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన మండలంలోని పెద్దముద్దునూర్ గ్రామంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. మండలంలోని బాడిగెదిన్నె గ్రామానికి చెందిన భైరపోగు శివ (25) కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి నుంచి పెద్దముద్దునూర్ గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ నుంచి పెంట్లవెల్లి వెళ్తున్న కారు వేగంగా పెద్దముద్దునూర్ గ్రామ సమీపంలో ఢీకొనడంతో శివకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చెరువులో పడి...

ఉప్పునుంతల, జనవరి 1: చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని మామిళ్లపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. మామిళ్లపల్లికి చెందిన బోయ పరమేశ్(28)కు మూర్ఛవ్యాధి ఉన్నది. ఆదివారం మధ్యాహ్నం గ్రామంలోని ఊరచెరువుకు బహిర్భూమికి వెళ్లగా, చెరువు వద్ద మూర్ఛవ్యాధి వచ్చి నీటిలో పడి మృతిచెందినట్లు తెలిపారు. ఆదివారం ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని, సోమవారం చెరువు నీటిలో శవం తేలిందని గ్రామస్తులు తెలిపారు. మృతునికిభా ర్య లలిత, కూతురు ఉన్నారు.

చికిత్స పొందుతూ ఎంపీడీవో మృతి

చారకొండ, జనవరి 1 : చికిత్సపొందుతూ ఎంపీడీవో మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. చారకొండ ఎంపీడీవో జయసుధ (46) బ్రెయిన్‌స్ట్రోక్‌తో దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. డిసెంబర్ 28న మండలంలోని చారకొండ, సిరుసనగండ్ల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని విధులు ముగించుకొని ఇంటికి చేరుకున్నది. అదేరోజు రాత్రి అస్వస్తతకు గురికావడంతో వెల్దండలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఆమెకు వైద్యులు పరీక్షలు నిర్వహించగా బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చినట్లు నిర్ధారించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందింది. చారకొండకు 2019లో ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టి నాలుగున్నరేండ్లు విధులు నిర్వహించారు. కల్వకుర్తిలో ఆమె భౌతికాయంపై ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీపీ నిర్మలా, బీఆర్ఎస్ నేత గజ్జెయాదయ్యగౌడ్ తదితరులు నివాళులర్పించారు. ఆమెకు భర్త కరుణాకర్‌తో పాటు కుమారుడు,కుమా ర్తె ఉన్నారు.

చెరువులో శవమై తేలిన వ్యక్తి..

నాగర్‌కర్నూల్, జనవరి 1 : జిల్లా కేంద్రం కేసరి సముద్రం చెరువులో సోమవారం సాయంత్రం ఓ వ్యక్తి శవమై తేలిన ఘటన చోటు చేసుకున్నది. న్యూఇయర్ వేడుకల్లో భాగంగా రద్దీగా ఉన్న ట్యాంక్‌బండ్ తూము వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి నీటిలో తేలాడుతూ ఉన్నట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి దవాఖానకు మార్చురీకి తరలించారు. దీంతో పోలీసులు మృతుడి వద్ద ఉన్న ఆధారాలతో కొత్తకోటకు చెందిన మౌలాలిగా గుర్తించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. తెల్లవారుజామున ఇంటినుంచి బయటకు వచ్చిన మౌలాలి నాగర్‌కర్నూల్ చెరువులో శవమై తేలడంపై స్థానికులు అనుమానిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

న్యూఇయర్ జోష్

కేక్‌కట్ చేస్తున్న ఎస్పీ, పోలీస్ అధికారులు

నాగర్‌కర్నూల్, జనవరి 1 : జిల్లాలో కొంగొత్త ఆశలతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా ప్రాంతాల్లో యువతీ, యువకులు, చిన్నారులు కొత్త సంవత్సరం వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. యువక బృందాలు, ప్రజాసంఘాలు, పలు కాలనీల్లో కేక్ కట్‌చేసి ఇంగ్లిష్ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం మినీట్యాంక్‌బండ్ చిన్నారులకు వేదికగా మారింది. వందలాది మంది చిన్నారులకు అహ్లాదాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా బేకరీలు, మిఠాయిల దుకాణాలు సందడిగా కనిపించింది. కాగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్థానికఎంబీ చర్చిలో వేడుకలను నిర్వహించి ప్రార్థనలు చేశారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, జనవరి 1 : అచ్చంపేటలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట కిశోర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రమేశ్, సంతోశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్ జనవరి 1: ఉమ్మడి అమ్రాబాద్, పదర మండలాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం యువత కేరింతలతో 2023కు వీడ్కోలు పలికారు. నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్‌చేశారు. సోమవారం మహిళలు ఇండ్ల ముంగిళ్లలో ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒకరికొకరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కోడేరు మండలంలో..

కోడేరు, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో లిటిల్‌సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో యువకులు కేక్ కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శేఖర్‌రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, జనవరి 1 : మండలంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి యువకులు గ్రామ కూడళ్ల వద్ద నృత్యాలు చేశారు. పటాకులు కాల్చి కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం అందరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కాగా మండల కేంద్రంలోని కేజీబీవీలో వేడుకలు నిర్వహించారు. సోమవారం అప్పాజిపల్లి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం, ఆవంచ వేంకటేశ్వర ఆలయంలో భక్తులు పెద్దసంఖ్యలో స్వామివార్లను దర్శించుకున్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను పట్టణ వాసులు ఘనంగా జరుపుకొన్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లను కట్ చేసి పంపిణీ చేశారు. బేకరిల వద్ద కేక్‌ల విక్రయాల కోసం పట్టణంలో రోడ్లపై చాలాచోట్ల కేక్‌ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవాం మహిళలు ఇండ్ల ముంగిట రంగురంగులతో ముగ్గులు వేశారు. అనంతరం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 1 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో యూత్ సభ్యులు న్యూఇయర్ వేడుకలు పురస్కరించుకుని కేక్‌లను కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు. సోమవారం మహిళలు తమ గృహాల ఎదుట రంగవల్లులు తీర్చిదిద్దారు. కాగా సత్యసాయి ప్రశాంతి సన్నిధిలో బాలవికాస్ చిన్నారుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

ఎస్పీ కార్యాలయంలో

నాగర్‌కర్నూల్, జనవరి 1 : జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్‌వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో పోలీసులు కేకులను కట్‌చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎస్పీకి పలువురు పూలబొకేలను అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఏఎస్పీ రామేశ్వర్ పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జనవరి 1: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాత్రి యువతీ,యువకులు,మహిళలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు తెల్లవారు జామున ఇంటి వాకిళ్లలో ముగ్గులు వేశారు. ఎంపీపీ లింగమ్మ, విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు రవిశంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధీర్‌గౌడ్, జిల్లా నాయకుడు కేటీ తిర్పతయ్య, మాజీ జెడ్పీటీసీ తిర్పతయ్య, సర్పంచ్ తిర్పతయ్య ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

బల్మూరులో..

బల్మూరు, జనవరి1: 2024 నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన ఆలయాలకు వెళ్లి పూజ లు చేశారు. కొత్త ఏడాది అన్నివిధాలా అభివృ ద్ధి చెందాలని మండల ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 1 : మండలంలోని గ్రామాల్లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌లు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇండ్ల ముందు రకరకాల ముగ్గులతో సందడి చేశారు.

నాగర్‌కర్నూల్‌లోశ్రీన గర్ కాలనీలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

కేజీబీవీలో నూతనస ంవత్సరవేడు కలనుని ర్వహిస్తున్న బాలికలు

కల్వకుర్తిలో ముగ్గులు వేస్తున్న మహిళ

నాగర్‌కర్నూల్ ట్యాంకుబండ్‌లో ఆటల్లోము నిగితేలినచి న్నారులు

నాగర్‌కర్నూల్ ఎంబి చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు

కొల్లాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఆటో కార్మికులు

అలయాలకు పోటెత్తిన భక్తజనం

పబ్బతిఆ ంజనేయస్వామిఆ లయంలో క్యూలైన్‌లో ఉన్న భక్తులు

ఊర్కొండ, జనవరి 1 : నూతన సంవత్సరం కావడంతో మండలంలో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మండల పరిధిలోని ఊర్కొండ పేట పబ్బతి ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుల తాకిడితో అలయ ప్రాంగణం జనసంద్రం లాగా మారింది. స్వామివారి దర్శనానికి గంటల తరబడిగా భక్తులు క్యూలైల్లో వేచియున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో నూతన వాహనాలకు పూజలు చేశారు. అదే సోమవారం కావడంతో సుమారు 200 పైగా సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపించారు. అర్చకులు భక్తులకు అర్చనలు నిర్వహించారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం, రామాలయంతో పాటు పలు ఆలయాలు భక్తులకు కిక్కిరిసాయి. నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి 1 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రం సమీపంలో వెలిసిన సాయినాథుడి ఆలయానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 1 : మండలంలోని పాలెం, వట్టెం గ్రామాల్లో వేంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాల్లో శివాలయాలు, అయ్యప్ప దేవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా వేలాదిగా ఆలయాలకు భక్తులు తరలివచ్చారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయాల్లో అర్చనలు,అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాలెం ఆలయంలో భక్తులతో కిటకిటలాడుతున్న దృశ్యం

మత్స్యకార సంఘం జిల్లా డైరెక్టర్‌గా ఈశ్వరయ్య

ధ్రువీకరణపత్రం తీసుకుంటున్న ఈశ్వరయ్య

తిమ్మాజిపేట, జనవరి 1 : మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్‌గా మండలంలోని బుద్ధసముద్రం గ్రామానికి చెందిన ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మత్స్యకార ఎన్నికల్లో ఈశ్వరయ్య గెలుపొందారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనకు ధృవీకరణ పత్రం అందజేశారు. సంఘం నాయకులు లక్ష్మణ్ అభినందనలు తెలిపారు.

ఘనంగా సత్యేంద్రనాథ్ జయంతి

నాగర్‌కర్నూల్, జనవరి 1 : శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని అమలాపురంలో అంధుల పాఠశాలలో శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ, రచయిత, మోటివేషనల్ స్పీకర్ అరుణ్‌కుమార్ జయంతిని నిర్వహించి విరాళం అందజేశారు. అనంతరం పీఎస్ఎల్వీ-సి 58 రాకెట్ ప్రయోగం విజయవంతమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో కలిసి బోస్ పనిచేసారని, విశ్వ ఆవిర్భావానికి మూలమని భావిస్తున్న దైవకణాల ఆవిష్కరణకు బోస్ మేధస్సే కారణమన్నారు.

భీమాకోరేగావ్ వీరుల శౌర్య దినోత్సవము

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం 206వ భీమాకోరేగావ్ మహర్ వీరుల కార్య దివస్‌ను అంబేడ్కర్ ఐడియాలజి మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎం నాయకులు అశోక్, కృష్ణయ్యలు మాట్లాడుతూ మూల భారతీయులు సాధించిన అసలైన యుద్ధ విజయ చరిత్రను భీమా కోరేగాన్ యుద్ధం అన్నారు. కార్యక్రమంలోమద్దిలేటి, చంద్రయ్య, వెంకటస్వామి ఉన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

తిమ్మాజిపేట, జనవరి 1 : మండలంలోని అప్పాజిపల్లికి చెందిన రాఘవేందర్‌కు ఇటీవల ఆర్మీలో ఉద్యోగం వచ్చింది. తన మొదటి వేతనాన్ని స్థానిక లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి సోమవారం తల్లిదండ్రులు లక్ష్మిదేవి,రాంచంద్రయ్యల ద్వారా ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతమ్మ, రమేశ్, మహిపాల్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

పడిపూజలో పాల్గొన్న భక్తులు

బిజినేపల్లి, జనవరి 1 : మండల కేంద్రంలో ఆనందగిరి గుట్టపై అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అయ్యప్పస్వాములు భక్తిగేయాలను ఆలపిస్తూ పూజా కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహస్వామి, పులేందర్ రెడ్డి, సురేందర్, శ్రీను, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

గడపగడపకూ శ్రీరాముడి అక్షింతలు

ఉప్పునుంతలలో అక్షింతలను అందజేస్తున్న దృశ్యం

ఉప్పునుంతల, జనవరి 1: ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో బలరాముడి పూజలో ఉపయోగించిన అక్షింతలు సోమవారం ఉప్పునుంతలకు చేరాయి. స్థానిక శివాలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సరిత, బంగారయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 1 : అయోధ్యలో శ్రీరామమందిరం ఈనెల 22న ప్రారంభోత్సవం సందర్భంగా కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి, మాదవరావుపేట గ్రామాల్లో గడపగడపకు శ్రీరాముడి అక్షింతలు, మందిరం చిత్రపటం, ఆహ్వానపత్రికలను స్థానిక మాజీ ఎంపీపీ సుధారాణి సోమవారం పంపిణీ చేశారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 1 : మండల కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో గడపగడపకూ అక్షింతలను సోమవారం పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యుడు లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ శ్రీరాముడి ఫొటో, కరపత్రం అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

వెంకటయ్యభౌ తికకాయంపైపూ లమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి, జనవరి 1 : పురపాలికలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుడు గొరటి వెంకటయ్య కుటుంబాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. వెంకటయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన చారకొండ ఎంపీడీఓ జయప్రద కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ సైదులు, బీఆర్ఎస్ నాయకులు మూర్తి, ఆంజనేయులు, శివ ఉన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

చారకొండ, జవవరి 1 : జడ్చర్ల - కోదాడ జాతీయ రహదారిపై అదుపుతప్పి బైక్‌కింద పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం లింగాల మండలం కొత్తగుంటపల్లికి చెందిన చెన్నకేశవులు తన ఇద్దరూ కూతుర్లు మండల కేంద్రంలోని కేజీబీవీలో చదువుకుంటున్నారు. ఈ సందర్భంగా భార్య పల్లవి, కుమారుడు సిద్ధార్థతో కలిసి బైక్‌పై మండల కేంద్రానికి వస్తున్నారు. ఈ క్రమంలో సమీపంలో రాగానే అదుపుతప్పి బైక్ కింద పడిపోవడంతో చెన్నకేశవులు తీవ్రగాయాలయ్యాయి. భార్య, కుమారుడికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానిక ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

ఇంటింటికెళ్లి ఈ కేవైసీ నమోదు

తాడూరు, జనవరి 1: మండల కేంద్రంలోని చెన్నకేశవ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఎంగంపల్లి, నాగుదేవ్‌పల్లి, అంతారం, ఎట్టిధర్‌పల్లి, గోవిందాయిపల్లి, భలాన్‌పల్లి, పాపగల్, యాదిరెడ్డిపల్లితో పాటు ఆయా గ్రామాల్లో ఇంటింటికెళ్లి లబ్ధిదారులకు ఈ కేవైసీ ఆన్‌లైన్ కార్యక్రమాన్ని నమోదు చేయడం జరిగింది. మిగతా వారందరికీ సకాలంలో ఆన్‌లైన్ చేయనున్నట్లు తెలిపారు.